# ఆధునిక నీతి కథలు



తాళ్ళూరు నాగేశ్వరరావు

పడమటి ఆకాశం నిద్రాదేవి ఒడిలో కళ్ళుమూస్తూండగా, చీకట్లు తెరలు విప్పుకొంటుండగా, ఊరికి ఉన్నతాధికారిలా ఎత్తైన మెట్లమీదున్న పోలీసుస్టేషన్ మెట్లెక్కింది వెంకటలక్ష్మి– చెదిరిన జుట్టుతో, చిరిగిన జాకెట్టుతో, నలిగిన చీరతో, ఉరిమే మేఘంలాంటి మొహంతో, దెబ్బతిన్న ఆడ బెబ్బులి రోషంతో.

గోళ్ళు గిల్లుకుంటూ గుమ్మంలో కడపరాయిలో నిలబడ్డ హెడ్ కానిస్టేబుల్ కోటయ్య, ఆమె భీకరాకారాన్ని చూసి, రెండడుగులు లోపలకెళ్ళాడు. ఏదో కేసు బుక్కులోకి ఎక్కబోతుందనుకున్నాడు మర్నాడు.

లోపల ఎస్సై మధ్యాహ్నం జరిగిన ఓ మర్డరు కేసు ఎఫ్. ఐ. ఆర్ మెరుగులు దిద్దుతున్నాడు–నలభై కాండిల్సు బల్బు వెలుగులో.

"ఏమైంది వెంకటలక్ష్మీ!" అన్నాడు హెడ్డు ప్రళయ ఝంఝా మారుతంలా లోపలకు దూసుకుపోతున్న ఆమెతో.

"ఏం కావాలి? బతుకు బుగ్గయి బురదలో కల్సింది" అంటూ ఎస్సై దగ్గరకు నేరుగా పోయింది వెంకటలక్ష్మి.

"బాబూ! నా మానం మురుక్కాలవ పాలైంది నన్ను రక్షించాలి. నేను పొలంనుంచి వొస్తావుంటే ఆ మున్సబు కొడుకు నన్ను పట్టుకొని, పొగాకు పొలంలోకి లాగి, బలవంతాన అనుభవించాడు. గిచ్చినా, గింజుకున్నా, ఏడ్చినా, మొత్తుకున్నా యిడ్చిపెట్టలేదు. వాడు కామం తీర్చుకున్నాడు. నా కడుపులో చిచ్చుపెట్టాడు. ఆ మున్సబు కొడుకు జైలు కెళ్ళాల. వాడికి ఏడేళ్ళు శిక్ష పడాల. కేసెట్టండి కోరుటు కెక్కుతాను" అంది వెంకటలక్ష్మి నిప్పులు కక్కుతూ.

ఎస్సై తలెత్తి చూశాడు.

కామజ్వాలకు బలైన వెంకటలక్ష్మికేసి చూసి, కొన్ని సుఖాల్ని బలవంతాన పొందడంలోనే స్వర్గం ఉంది అనుకున్నాడు హెడ్డు.

---

పట్టుం — పౌరుషం . 5

---

ఎవ్వరూ తుంచి, వాసన చూడని యౌవ్వనపు ఎఱ్ఱ గులాబీ లాంటిది వెంకటలక్ష్మి. ఇప్పుడా ఎఱ్ఱగులాబీ మైలపడి, వాడిపోయింది.

"టవును కెళ్లాలి" అన్నాడు ఎస్సై.

"ఎందుకూ ?" అంది వెంకటలక్ష్మి ఆడుపాళ్ళ అమాయకత్వంతో.

"లేడీ డాక్టరు సర్టిఫికెట్ యివ్వాలి-రేప్ జరిగినట్టు" అన్నాడు ఎస్సై.

"ఎళతాను" అంది వెంకటలక్ష్మి కత్తిలాంటి చూపుతో.

"మూడు మైళ్ళు నడవాల" అన్నాడు హెడ్డు.

"నడుస్తా" అంది వెంకటలక్ష్మి నిప్పులోంచి పొగ పైకివచ్చే పగతో.

"తీసికెళ్ళు" అన్నాడు ఎస్సై.

"ఎస్సార్" అన్నాడు హెడ్డు ఉద్యోగ ధర్మం ప్రకారం సెల్యూట్ కొట్టి.

ఆ పైన రోడ్డెక్కి, డొంకలోకి దిగారు- హెడ్ కానిస్టేబుల్ ముందు, వెంకటలక్ష్మి వెనకా.

ఇరు వైపులా ఈత చెట్లు. ఆ చెట్ల మధ్య చిక్కని చీకటి.

జన సంచారం లేదు.

"మున్నబు కొడుక్కి జైలుశిక్ష పడాలి. అదేగా నీ పగ"అన్నాడు హెడ్.

"అవ్"అంది వెంకటలక్ష్మి పగ, ద్వేషాన్ని వెళ్ళగక్కుతున్న ఆవేశంతో.

"అయితే నీ కేసు రుజువు కావాల."

"కాదా ?"

"నిన్న నాడెప్పుడు చెరిచాడు ?"

"సాయంతరం."

"అంటే ఈ పాటికి మూడు గంటలయిపోయింది. మనం టవును కెళ్ళి అన్నటలకెళ్ళి డాక్టరమ్మగారితో టెస్టు చేయించేసరికి మరో రెండు గంటలు పడుతుంది........ ఇంత టైం గడిస్తే కేసు రుజువవటం కష్టం."

"మరేం చెయ్యమంటావ్ ?" అంది వెంకటలక్ష్మి ఏంచేయటానికేనా సిద్ధమేనన్న దృఢసంకల్పంతో."

"ఒక ఉపాయం చెబుతాను. చేస్తావా ?"

"ఆం !"

టవును మరో మైలు దూరమున్నదనగా వెంకటలక్ష్మిని డొంక పక్కనున్న కంచిచేలోకి నడుంచుట్టూ చేయివేసి తీసుకెళ్ళాడు హెడ్డు. అపాయం లేని

ఉపాయం ప్రకారం అతని కోర్కె బలానికి ఆమె బావిన అయి, లొంగి పోయింది. తృప్తిగా ఆమెను అనుభవించాక— "ఇప్పుడు కేసు స్ట్రాంగ్‌గా వుంటుంది" అన్నాడు హెడ్‌కానిస్టేబులు కొండయ్య, కాకీ దుస్తులపైన దుమ్ము దులుపుకుంటూ; చీకట్లో చేసిన పాపాన్ని చేతులతో దులిపేసినట్టు.

"మరి మున్నబు కొడుక్కి శిక్ష పడుతుందా?" అంది వెంకటలక్ష్మి చల్లారని పగతో.

"తప్పకుండా. ఏడేళ్ళు" అన్నాడు హెడ్డు సాక్ష్యానికి అదనపు బలాన్ని ఇచ్చిన ధీమాతో.

వెంకటలక్ష్మిని టవునుకు తీసుకెళ్ళాడు హెడ్డు- నేరుగా గవర్నమెంట్ హాస్పటల్‌కు. నైట్ డ్యూటీలో చేరిన లేడీడాక్టరు, వెంకటలక్ష్మిని పరీక్ష చేసింది. ఆ తర్వాత లేడీడాక్టరు సర్టిఫికెట్ వ్రాసి హెడ్ కానిస్టేబుల్ చేతి కిచ్చింది. అందులో ఇట్లా వుంది; ఒక గంట క్రితమే వెంకటలక్ష్మి చెరచ బడిందని వైద్య పరీక్ష ద్వారా ధృవీకరించడమైంది."

*చట్టాన్ని అమలు జరిపే వ్యక్తి కాళ్ళ జారినా, ఆ జారుడు నంతెళ్ళను సాక్ష్యం తగిలించక పోదు.*

---

**ఫిబ్రవరి నెల యువ భావపరిచయ పోటీ**

**రు. 25-00 బహుమతి పొందిన వ్యాఖ్య**

"పెళ్ళికంటూ చెప్పి పిల్లి చేతబట్టి
పెట్టె మరచెవయ్య పిచ్చి తండ్రి"

జి. నాగేశ్వరరావు
శ్రీశైలం